మరో రెండు హామీలు అమలు చేస్తాం

- 'ఖేడ్' మున్సిపాలిటీకి రూ. 20కోట్లు
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కల్హేర్, ఫిబ్రవరి 24: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మరో రెండు హామీలను రెండురోజుల్లో అమలు చేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని మాసాన్‌పల్లి, దేవునిపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రూ.2లక్షల పంటరుణాలను మాఫీ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసే వివిధ అభివృద్ధి పనుల బిల్లులను తొరగా చెల్లిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగూరు ప్రాజెక్టు నుంచి నల్లవాగు ప్రాజెక్టులోకి నీళ్లు తరలించేందుకు కాలువల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించగా సీఎం రేవంత్‌రెడ్డి రద్దు చేశారన్నారు. నల్లవాగు కింద ప్రస్తుతం సాగవుతున్న ఆరువేల ఎకరాలు కాకుండా మరో రెండువేల ఎకరాలు సాగు చేసేందుకు నీళ్లు అవసరమన్నారు.

కాలువలు నిర్మించి నాగల్‌గిద్ద, మనూరు, కంగ్టి మండలాల రైతులకు సాగు నీరందించేలా చూడాలని సీఎంను కోరామన్నారు. అక్రమంగా ఇసుకను తరలించే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో నిర్మించిన క్రీడాప్రాంగణాలు నిరూపయోగంగా ఉన్నాయన్నారు. మాసాన్‌పల్లిలో ఉన్నత పాఠశాల నూతన భవనం, కల్హేర్‌లో అంగన్‌వాడీ భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరగా ఎమ్మెల్యే స్పందించి వచ్చే ఏడాదిలో చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, మాసాన్‌పల్లి మాజీ సర్పంచ్ గోపాల్, నాయకులు సంజీవరెడ్డి, భాస్కర్‌గుప్తా, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, శంకర్, దుర్గారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖేడ్ మున్సిపాలిటీకి రూ. 20కోట్లు

నారాయణఖేడ్, ఫిబ్రవరి 24: నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు రూ.20కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని బసవేశ్వర చౌక్ నుంచి మంగల్‌పేట్ ముదిరాజ్ భవన్ వరకు సీసీ రోడ్డు ఏర్పాటుకు రూ.5కోట్లు, పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి మున్సిప్ కోర్టు వరకు రోడ్డు అభివృద్ధికి రూ.2కోట్లు మంజూరయ్యాయన్నారు. అన్ని వార్డులో పలు అభివృద్ధి పనులతోపాటు అంగన్‌వాడీ, కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం మరో రూ. 65కోట్లు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గంలోని రోడ్ల ఏర్పాటుకు రూ.29 కోట్ల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామని, త్వరలో నిధులు మంజూరవుతాయన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రతి ఇంటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను ఈనెల 27న ప్రారంభించనున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ఉత్సాహంగా లెడ్ కాన్ఫరెన్స్ వేడుకలు

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 24: పట్టణంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సెయింట్ పీటర్స్ విద్యా సంస్థల చైర్మన్ ఆంథోనీరెడ్డి జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు మేధస్సుకు పదునుపెట్టి నూతన ఆవిష్కరణలను శ్రీకారం చుట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన స్టాళ్ల ను తల్లిదండ్రులు సందర్శించారు. వినూత్న పద్ధతుల్లో విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్లు ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవికుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మహేందర్‌రెడ్డి, లియో కోఫౌండర్ యానిశ్, లీడ్ ప్రతినిధులు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాఠశాల చైర్మన్ ఆంథోనీరెడ్డి

బొంతపల్లిలో మెగా హెల్త్‌క్యాంప్

గుమ్మడిదల, ఫిబ్రవరి 24: న్యూలాండ్ ల్యాబరేటరీ పరిశ్రమ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బొంతపల్లి పారిశ్రామిక గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. రూ.4లక్షల విలువ చేసే హెల్త్‌క్యాంపును ఎంపీపీ సద్ది ప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీడీవో ఉమాదేవి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ దవాఖాన వైద్యులు కంటి పరీక్షలు, షుగర్, బీపీ చెకప్, డయాబెటీస్ వంటి ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. పరిశ్రమ యాజమాన్యం పారిశ్రామిక గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించడం అభినందనీయమన్నారు. బొంతపల్లి గ్రామానికి ఒక అంబులెన్స్ సర్వీస్‌ను ఏర్పాటు చేయాలని పరిశ్రమ యాజమాన్యాన్ని కోరారు. దీనికి పరిశ్రమ యాజమాన్యం సానుకూలంగా స్పందించారు. వీరితోపాటు ఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ నాగేందర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సద్ది విజయభాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహ్మద్ హుస్సేన్, నాయకులు వినోద్‌గౌడ్, గోపాల్, చక్రపాణి, పరిశ్రమ యాజమాన్యం జీఎం శివకుమార్, జీఎం.హెచ్ఆర్. రవి, హర్ష, ప్రసాద్ పాల్గొన్నారు.

మెగా హెల్త్‌క్యాంపులో ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ సద్ది విజయభాస్కర్‌రెడ్డి

సైన్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థిని ప్రతిభ

న్యాల్‌కల్, ఫిబ్రవరి 24: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎఫ్‌పీఎస్‌టీ, టీబీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో మండలంలోని మిర్జాపూర్(బి) జడ్పీ పాఠశాల విద్యార్థిని ప్రతిభ కనబర్చింది. శనివారం సంగారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో పాఠశాలకు చెందిన విద్యార్థిని సాదియ నౌశన్ తృతీయస్థానంలో నిలిచినట్లు పాఠశాల హెచ్ఎం విజయ్‌కుమార్, ఉపాధ్యాయుడు రాజునాయక్ తెలిపారు. ఎఫ్‌పీఎస్‌టీ, టీబీఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు విద్యార్థికి బహుమతి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

రాష్ట్రస్థాయిలో పాఠశాల విద్యార్థి తృతీయ స్థానంలో నిలిచినందుకు గ్రామ మాజీ సర్పంచ్ నిర్మలారెడ్డి, హద్నూర్ పీఏసీఎస్ చైర్మన్ జగన్నాథ్‌రెడ్డి, పాఠశాల విద్యాకమిటీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో బహుమతి, ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న విద్యార్థి సాదియ నౌశన్

కేతకీ జాతరపై సమన్వయ సమావేశం

ఝరాసంగం, ఫిబ్రవరి 24: కేతకీలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై శనివారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జహీరాబాద్ ఆర్డీవో రాజు సమన్వయ సమావేశం నిర్వహించారు. కేతకీలో అధికారులు నిర్వహించాల్సిన పనులపై ఆర్డీవో చర్చించారు. సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా సహాయ కమిషనర్ శివరాజ్, ఎంపీపీ దేవదాస్, జడ్పీటీసీ వినీలా, మండల ప్రత్యేక అధికారి భిక్షపతి, తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీవో సుధాకర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి శశిధర్,ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, వైద్యాధికారి రమ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హనుమంత్ రావు పాటిల్, అధికారులు హాజరయ్యారు.

సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రాజు

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌లో జిల్లాకు మూడోస్థానం

సంగారెడ్డి కలెక్టరేట్, ఫిబ్రవరి 24: రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లాకు మూడోస్థానం లభించింది. శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా సైన్స్ కేంద్రం నుంచి ఆన్‌లైన్‌లో ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం (ఎఫ్‌పీఎస్‌టీ), జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం (టీబీఎస్ఎఫ్) సంయుక్తంగా ఆన్‌లైన్‌లో పోటీలు నిర్వహించారు. జిల్లాస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలో న్యాల్‌కల్ మండలం మీర్జాపూర్(బీ) జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినీ సాదియనౌసిన్ మొత్తం 50 మార్కులకు 44మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడోస్థానం సాధించింది. విజేతను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అభినందించారు. కార్యక్రమంలో డీసీఈబీ సెక్రెటరీ లింబాజీ, జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం కోశాధికారి రామకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, గైడ్ టీచర్లు సరస్వతి, నవనీత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, గైడ్ టీచర్లు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చౌటకూర్, ఫిబ్రవరి 24: మండలంలోని గంగోజిపేట, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. జీఈఎస్ పథకం కింద ఆయా గ్రామాలకు రూ. 10 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో సీసీ రోడ్లు వేస్తున్నారు. ఈ పనులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నత్తి దశరత్ ప్రారంభించారు. అడిగిన వెంటనే గ్రామాలాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి దామోదరకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పట్లోళ్ల మాణిక్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గుండన్నోల్ల శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, గౌండ్ల బాలాగౌడ్, మోహన్‌రెడ్డి, మహేశ్వర్, చెన్నంరెడ్డి, గొల్ల శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

బాడీబిల్డింగ్ పోటీల్లో అభిషేక్‌కు పతకాలు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 24: రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో ఆర్సీపురం డివిజన్‌కు చెందిన అభిషేక్ పతకాలు సాధించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 5వ సుల్తాన్ క్లాసిక్ రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ 65 కేజీల సీనియర్ విభాగంలో రజత పతకం, 65కేజీలు జూనియర్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా అభిషేక్ చారి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. జాతీయస్థాయిలో పతకాలు సాధించాలనే లక్ష్యంతో ప్రతిరోజూ సాధన చేస్తున్నానని, ఈఏడాది జాతీయస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

రజత,కాంస్య పతకాలతో పాటు సర్టిఫికెట్‌ని తీసుకుంటున్న బాడీబిల్డర్ అభిషేక్‌చారి

సమస్యలు పరిష్కరించండి

అమీన్‌పూర్, ఫిబ్రవరి 24: అమీన్‌పూర్ తహీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాధికను అమీన్‌పూర్ మున్సిపాలిటీ, మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాధికతో రేషన్ డీలర్ల సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. ఆమెను కలిసిన వారిలో మహిపాల్‌రెడ్డి, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించండి

జిన్నారం, ఫిబ్రవరి 24: గ్రామాభివృద్ధికి సహకరించాలని మాదారం గ్రామస్తులు తహసీల్దార్ భిక్షపతిని కోరారు. శనివారం మాజీసర్పంచ్ సురేందర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మల్లేశ్, గ్రామస్తులు నూతన తహసీల్దార్‌ను ఆయన కార్యాలయంలో మార్యదపూర్వకంగా కలిశారు. గ్రామంలో జరుగుతున్న పనులను వివరించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌ను శాలువాతో సన్మానించారు. మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, సుధాకర్‌గౌడ్, గణేశ్, బల్బీర్‌సింగ్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 24: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అన్నారు. భెల్ హాకీ క్రీడామైదానంలో బ్లూబర్డ్ స్కూల్ వార్షికోత్సవానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడల్లో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాలీబాల్ ప్లేయర్ కృష్ణం రాజు, మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీనాయుడు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ అందజేస్తున్న కార్పొరేటర్

బొంతపల్లిలో జ్యోతిర్లింగ మహాపడి పూజ

గుమ్మడిదల, ఫిబ్రవరి 24: మండలంలోని బొంతపల్లి భవానీ ప్రభులింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం జ్యోతిర్లింగ మహాపడిపూజ నిర్వహించారు. ఆలయ వంశపారంపర్యకులు గటాటి భద్రప్ప, మాజీసర్పంచ్ గటాటి ఉమారాణి, సోదరులు శివకుమార్, రమేశ్, రాము ఆధ్వర్యంలో శివస్వాములు జ్యోతిర్లింగ మహాపడి పూజను నిర్వహించారు. భజన బృందం పాటలతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో పులకించిపోయింది. అనంతరం శివస్వాములకు, భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. కార్యక్రమానికి ఎంపీపీ సద్ది ప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, భక్తులు హాజరయ్యారు.



ప్రభులింగేశ్వర స్వామి ఆలయంలో జ్యోతిర్లింగ మహాపడిపూజ నిర్వహిస్తున్న శివస్వాములు

వీరభద్రస్వామి ఆలయంలో చండీ హోమం

జిల్లాలోని సుప్రసిద్ధ శైవక్షేత్రమైన బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో శనివారం చండీహోమం నిర్వహించారు. మాఘ పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ ఈవో శశిధర్‌గుప్తా, జూనియర్ అసిస్టెంట్ సోమయ్య ఆధ్వర్యంలో వేదపండితుడు లక్ష్మీనర్సింహాచార్యులు చండీ హోమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

సంగారెడ్డిలో నిర్వహించిన బీజేపీ సంకల్ప యాత్రలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు

కంది, ఫిబ్రవరి 24: ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మేకపోతు గాంభీరం ప్రదర్శిస్తున్నదని బీజేపీ రాష్ట్ర నా యకులు రఘునందన్‌రావు, యేండల లక్ష్మీనారాయణ అన్నారు. వంద రోజుల్లో అమలుచేస్తామన్న ఆరు గ్యారెంటీల సంగతేంటని ప్రశ్నించారు. శనివారం సంగారెడ్డిలో బీజేపీ విజయ సంకల్పయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పాత బస్టాండ్‌లో నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒక్కటే అమలు చేస్తుందని, మిగిలిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఏ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదా వరీఅంజిరెడ్డి, పులిమామిడి రాజు, సంగప్ప, రాజుగౌడ్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలుస్తున్న భారత్

హత్నూర, ఫిబ్రవరి 24: అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తూ భారతదేశం ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని కేంద్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి పురుషోత్తమ్ రూపాల తెలిపారు.

బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సంకల్ప్ యాత్ర శనివారం హత్నూర మండలం గుండ్లమాచునూర్ నుంచి నర్సాపూర్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో నాయకులు మురళీయాదవ్, రఘువీరారెడ్డి, వాల్దాస్ మల్లేశం గౌడ్, నాగప్రభు గౌడ్ పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మకు ప్రత్యేక పూజలు

అమీన్‌పూర్, ఫిబ్రవరి 24: అమీన్‌పూర్‌లో నాలుగురోజులుగా జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర ఆదివారంతో ముగియనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నీలం భిక్షపతి తెలిపారు. శనివారం భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవార్లకు బంగారు గడ్డలు సమర్పించి ఒడిబియ్యం పోశారన్నారు. సమ్మక్క సారలమ్మ ఆదివారం వన ప్రవేశం చేయనున్నట్లు చెప్పారు. అమ్మవార్లను ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.

అమీన్‌పూర్ సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొన్న భక్తులు

చేదెక్కిన చెరుకు రైతుల బతుకులు

- సాగు ఖర్చులనుగుణంగా మద్దతు ధర ప్రకటించాలని రైతులు డిమాండ్
- జహీరాబాద్ ప్రాంతంలో అధికంగా చెరుకు సాగు
- 2024-25సీజనకు చెరకు ఎఫ్ఆర్పీ ప్రకటించిన కేంద్రప్రభుత్వం

జహీరాబాద్, ఫిబ్రవరి 24 : తీపిని అందించే చెరుకు రైతులకు కేంద్రప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించడం లేదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరుకు పంట సాగు చేస్తున్న రైతుల బతుకు చేదెక్కింది. చెరుకు సాగు ఖర్చులు పెరిగిపోవడం, కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రకటించే ఎఫ్ఆర్పీ(ఫెయిర్ ఆండ్ రెమ్యూనరేటివ్ ప్రైస్) ధరను క్వింటాకు రూ.340గా కేంద్ర మంత్రిమండలి బుధవారం ప్రకటించింది.

2024-25 సీజన్‌కు సంబంధించిన మద్దతు ధరను రూ. 25 పెంచుతూ కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది. చెరుకు మద్దతు ధర పెంచకపోవడంతో రైతులు పెట్టిన పెటుబడులు రాని పరిస్థితి నెలకొంది. చెరుకు పంటకు పెట్టుబడులు పెరిగినా, మద్దతు ధరను పెంచకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాది చెరు కు పంటకు మద్దతు ధర లేకపోవడం, జహీరాబాద్ మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలో ఉన్న ట్రైడెంట్ చక్కెర ఫ్యాక్టరీలో క్రషింగ్ ప్రారంభించకపోవడంతో రైతులు కర్నాటక, మహారాష్ట్రలకు చెరుకును సరఫరా చేశారు. గత సీజన్‌లో ఇచ్చిన మద్దతు ధర ఈ సీజన్‌లో ఇస్తే తమకు గిట్టుబటు కాదని రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరుకు పండిస్తు న్న రైతులకు ఏండ్లుగా చేదు అనుభవమే మిగులుతోంది. పెట్టుబడులు పెరిగినంతగా మద్దతు ధర లభించడం లేదు. గతంలో ట్రైడెంట్ యాజమాన్యం మద్దతు ధరను టన్నుకు రూ. 3269 రైతులకు ఇచ్చింది. ఈ మద్దతు ధర గిట్టుబాటు కాదని రైతులు ఆందోళన చేశారు. కేంద్ర ప్రభుత్వం పెరిగిన ఎరువులు, కూలీ ఖర్చులను దృష్టిలో ఉంచుకొని మద్దతు ధర ప్రకటించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

జహీరాబాద్‌లో రైతులు సాగు చెస్తున్న చెరకు పంట

జహీరాబాద్‌లో అధికంగా చెరుకు సాగు

జహీరాబాద్ డివిజన్‌లో 20వేల హెక్టార్లలో చెరుకు పంటను రైతులు సాగు చేస్తున్నారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. అగ్రిమెంట్, నాన్‌అగ్రిమెంట్ చెరుకు సాగులో ఉంది. కొందరు రైతులు చెరుకు పంటను సాగు చేసిన చక్కెర కర్మాగానికి అగ్రిమెంట్ చేయకుండా క్రషింగ్ సీజన్‌లో ఎక్కడ ఎక్కవ ధర ఉంటే ఆ పరిశ్రమకు చెరుకును తరలిస్తారు. ఒక ఎకరా చెరుకును పొలంలో సాగు చేయాలంటే రైతు రూ. 50 వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఎరువుల ధరలు, వ్యవసాయ పనులు చేసే కూలీ ఖర్చులు, పెట్టుబడి ఖర్చులు పెరిగినా మద్దతు ధర పెరగకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరుకును అధికంగా జహీరాబాద్, న్యాల్‌కల్, మొగుడంపల్లి, ఝరాసంగం, కోహీర్, రాయికోడ్ మండలంలో సాగు చేస్తున్నారు.

ముడి సరుకుతో కర్మాగారాలకు లాభం

చక్కెర ఫ్యాక్టరీలు అమ్మకాల్లో లాభాలను రైతులకు పంచాలి, కానీ ఎక్కడా అమలు చేయడం లేదు. చెరుకు గానుగ ద్వారా వచ్చే వ్యర్థ పదార్థాలు, మొలాసిస్, బెగాస్‌కు మార్కెట్‌లో మంచి ధర ఉంటుందని వ్యవసాయ నిపుణులు చెపుతున్నారు. ఈ వ్యర్థాల ధరకు సమానమైన ధర తమకు ఇవ్వాలని చెరుకు రైతులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన సలహా ధర ప్రోత్సాహకం రద్దయ్యాక కేంద్రం ఎఫ్ఆర్పీ (ఫెయిర్ అండ్ రెమ్యూనరేటివ్ ప్రైస్) విధానాన్ని అమలులోకి తెచ్చి 9.5 శాతం రికవరీ కలిపి ధరను నిర్ణయిస్తుంది. కేంద్రం ఎస్ఎంపీ (స్టాట్యూటరే మినియం ప్రైస్) ధరను ప్రకటించేది. రాష్ట్రం తన సలహా ధర, చెరుకు పన్ను రూపేణా ప్రభుత్వం పొందే డబ్బును రైతులకే ఇచ్చేవారు. ప్రైవేటు యాజమాన్యం ఇష్టారాజ్యంగా మారిందని రైతులు ఆరోపిస్తున్నారు. కేంద్రం ప్రకటించే మద్దతు ధర పూర్తి గా పరిశ్రమ యజమానులకు అనుకూలంగా ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

28న ఎంపీపీ ఎన్నిక

రాయికోడ్, ఫిబ్రవరి 24: రాయికోడ్ ఎంపీపీ ఎన్నిక ఈ నెల 28న నిర్వహిస్తామని ఎంపీడీవో ఎంఎం షరీఫ్ తెలిపారు. శనివారం రాయికోడ్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీపీగా విధులు నిర్వహించిన వెంకట్‌రావుపాటిల్ మృతి చెందడంతో హన్సాబాద్ ఎంపీటీసీ సార మమతాఅశోక్‌కు ఇన్‌చార్జి ఎంపీపీ బాధ్యతాలు అప్పజెప్పారన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాయికోడ్ కొత్త ఎంపీపీని ఈనెల 28న ఎన్నుకుంటామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు హాజరుకావాలని ఆయన సూచించారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన

కోహీర్, ఫిబ్రవరి 24: కోహీర్ (ఓంకార పట్టణం)లోని విశ్వేశ్వరాలయంలో దేవాతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శివలింగం, నందీశ్వరుడు, గణపతి, నాగదేవత, భద్రకాళి, వీరభద్రేశ్వరుడి విగ్రహాలకు ధాన్యాదివాసం నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఆదివారం ఉద యం ఆలయఆవరణలో హోమం నిర్వహించేందుకు అగ్నిగుండాలను నిర్మించారు. సోమవారం శివలింగం, నంది, గణపతి, నాగదేవత, భద్రకాళి, వీరభద్రేశ్వరుల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. విగ్రహాల ప్రతిష్ఠాపనను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

నిబంధనల ప్రకారం నడుచుకో